KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :90 | శుక్రవారం , 28 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు.

## ● హెచ్‌సీఎల్ న్యూ క్యాంపస్ ఓపెనింగ్‌లో సీఎం రేవంత్



దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు ఉందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇక హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయన్నారు.

తాను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు చాలామందికి తెలియదు, ఇప్పుడు ప్రపంచం అంగీకరిస్తోందన్నారు సీఎం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారని గుర్తు చేశారు.

2 లో

# తెలంగాణలో కొత్త రూల్..

## పాటించకుంటే సీజ్..



2 లో

తెలంగాణలో కొత్త రూల్ వస్తోంది. ఈ రూల్ పాటించకుంటే ఇక అంతే. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ రూల్ అమల్లోకి వచ్చిన వెంటనే, పాటించకుంటే పెద్ద నష్టమే పొంచి ఉంది. ఇంతకు ఆ రూల్ ఏమిటి? అసలు ఏం చేయాలనే డౌట్స్ ఉన్నాయా? అయితే ఈ కథనం పూర్తిగా చదవండి.

హైదరాబాద్ నగరంలో 100 కు ఒక ఫోన్ కాల్ వచ్చింది. తాను ఒక వాహనంలో ఉన్నానని, అయితే ఇక్కడి వ్యక్తులు అనుమానంగా ఉన్నట్లు ఆ ఫోన్ కాల్ సారాంశం. ఆ యువతి వెంటనే వాహనం నెంబర్ ను పోలీసులకు పంపింది

# ఎమ్మెల్సీ టికెట్ నాకొద్దు

## టీ కాంగ్రెస్ లో జగ్గారెడ్డి బిగ్ ట్విస్ట్



2 లో

# ఆరు రోజులైనా

## ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి..

### ఎందుకింత బాధ్యతారాహిత్యం..? : హరీశ్‌రావు



2 లో

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విలఫమైంది. టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో

## కొనసాగుతున్న సహాయక చర్యలు

### రంగంలోకి 'మార్కోస్ కమాండోలు'



2 లో

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. సొరంగం లోపల శిథిలాలను తొలగించే ప్రయత్నాల్లో రెస్క్యూ బృందాలు ఉన్నాయి. సహాయ చర్యల్లో మార్కోస్ కమాండోలు కూడా పాల్గొన్నారు.

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్నవారిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆరు రోజులుగా లోపల చిక్కుకుపోయిన కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఆ 8 మందిని రక్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. లోపల నెలకొన్న పరిస్థితులు సవాల్ గా మారాయి

# నూతన సాంకేతిక పరిజ్ఞానాలు

## రెండు వైపులా పదునున్న కత్తిలాంటివి

### : కేటీఆర్




2 లో

నూతన సాంకేతిక పరిజ్ఞానాలు రెండు వైపులా పదునున్న కత్తిలాంటివి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోకుంటే భారీ విధ్వంసం జరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయానికి వాడుకోవచ్చు, యుద్ధానికి వాడుకోవచ్చు నిర్ణయించుకోవాల్సింది మనమే అని పేర్కొన్నారు. అందరికీ సాంకేతిక అక్షరాస్యత (డిజిటల్ లిటరసీ) లేకుంటే అందరికీ సమాన అవకాశాలు అందించలేమని తెలిపారు. దేశంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ జూదం ఘోరాలు భారీగా పెరుగుతున్నాయని తెలిపారు. కేవలం కాలర్ ట్యూన్ పెట్టి వీటిని అరికట్టలేం అని కేటీఆర్ స్పష్టం చేశారు.


## నేటిమాట

అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు
ఏ పాటి వాడో చూడు ఎన్నుకుంటే
వెలగబెట్టడం కాదు ఇప్పటి దాకా
ఏం చేశాడో చూడు పెట్టుకునే
టోపీ కాదు, పెట్టిన టోపీ చూడు



- కాళోజి

## తాడు బొంగరం లేనోల్లే ఎదుగుతున్నారు.. మీరెలా ఉండాలి - ఈటల



## ప్రశాంతంగా ముగిసిన 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు..



2 లో

### ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు

# సీఎం రేవంత్ నిరూపించాలి

### - కిషన్‌రెడ్డి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ బుధవారం వ్యాఖ్యానించారు

2 లో



# సీఎం రేవంత్ రెడ్డివి అంతులేని అబద్ధాలు..

## ఎమ్మెల్సీ కవిత ఫైర్



2 లో

రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలతో తన పరిపాలనను కొనసాగిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలు చెబుతున్నారు. నెలకు రూ 6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్దాలు చెబుతున్న సీఎం.. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదు. మరి 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్దాలు చెబుతున్నారు..? అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలి.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## తెలంగాణలో కొత్త రూల్.. పాటించకుంటే సీజ్..

మొదటి పేజీ తరువాయి

అలా యువతి భయంగా ఉన్న కొద్ది క్షణాల్లోనే పోలీసులు వచ్చారు. ఆ యువతికి రక్షణ కల్పించారు. సాధారణంగా ఆ యువతి మొబైల్ ఫోన్ ట్రాకింగ్ చేసి, ఆమె ఎక్కడుందో గుర్తించే లోగా జరగరాని ఘటన జరగవచ్చు. అలాంటి వాటిని చెక్ పెట్టేందుకు కొత్త రూల్ వస్తుందని చెప్పవచ్చు. ఆ రూల్ అమల్లోకి వస్తే, యువతి కాల్ చేసిన క్షణాల్లో పోలీసులు అక్కడికి ఎలా చేరుకున్నారో, అదే రీతిలో పోలీసుల సేవలు ముమ్మందు అందనున్నాయి. ఆ రూల్ ఏమిటో తెలుసుకుందాం.

ఈ రూల్ అమల్లోకి వస్తే దేశంలోనే తొలిసారిగా తెలంగాణ అమలు చేసినట్లు రికార్డు సృష్టించవచ్చు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే విజయవంతం చేసి, దేశంలోనే సర్వే విజయవంతంగా పూర్తి చేసిన ఘనతను అందుకుంది. అలాగే ఈ కొత్త రూల్ అమల్లోకి వస్తే మళ్లీ అలాంటి రికార్డ్ సాధించినట్లవుతుంది. సాధారణంగా ఏ వాహనమైనా ఎక్కిన సమయంలో మహిళలు కాస్త అభద్రతా భావానికి లోను కావడం సహజం. అలాగే కొందరు రవాణా వాహనాల ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది.ప్రతి ప్రభుత్వ, ప్రవేట్ వాహనాలలో లొకేషన్ ట్రేసింగ్ డివైజ్ లను ఏర్పాటు చేయాలన్న నిబంధన రాబోతోంది. ప్రయాణికుల భద్రత కోసం పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, గూడ్స్ వెహికల్స్కు ఈ నిబంధన వర్తించనుంది. దీనిపై అనుమతి కోసం కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసింది. కేంద్రం అనుమతిస్తే దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇది అమలు కానుంది. ఈ రూల్‌ను పాటించకపోతే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈ డివైజ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రధానంగా ప్రయాణికులకు రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వాహనాలను కట్టడి చేయవచ్చన్నది ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి వాహనం ఎక్కడికి వెళుతుందో ఇట్టే పోలీసులు గుర్తించే అవకాశం ఉంటుంది. ఇది హైదరాబాద్ నగరంలో అమలైతే ఎన్నో ఘటనలను నివారించవచ్చని ప్రజలు తెలుపుతున్నారు.కాగా కేంద్రం అనుమతులు అందిన వెంటనే ప్రభుత్వం ఈ రూల్ అమలు చేయనుంది. పాత, కొత్త వాహనాలకు లొకేషన్ ట్రేసింగ్ డివైజ్ లను ఏర్పాటు చేయాల్సి వస్తుంది. ప్రజల భద్రత కోసం నిర్ణయం కావడంతో త్వరగా రూల్ అమల్లోకి రావాలని మహిళలు భావిస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారిక ప్రకటన రావడమే ఆలస్యం.. మీ వాహనానికి లొకేషన్ ట్రేసింగ్ డివైజ్ ఏర్పాటు చేసుకోండి.. లేకుంటే సీజ్ తప్పదు .

## సీఎం రేవంత్ రెడ్డివి అంతులేని అబద్ధాలు..

మొదటి పేజీ తరువాయి

### ఎమ్మెల్సీ కవిత ఫైర్

అబద్దాలు పదేపదే చెబితే నిజమవుతాయేమోనన్న భ్రమలో సీఎం ఉన్నారు. రాష్ట్ర ఆదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు. ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారు. కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదు. మరి ఈ అబద్దపు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు..? ఎవరిని మభ్యపెట్టడానికి చెబుతున్నారు..? అని కవిత ప్రశ్నించారు.ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ హైడ్రా విధ్వంసం వల్ల దాని ద్వారా ఆదాయం 5800 కోట్లకు పడిపోయింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్దాలు చెబుతున్నారు. కేసీఆర్ విశాల హృదయం తెలవాలంటే ఎస్ఎల్బీసీ విషయంలో అర్థమవుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఈ ప్రాజెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టర్‌కు 100 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారు కేసీఆర్. కరోనా తర్వాత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేమంటే మళ్లీ 100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు. కానీ కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ పెట్టిన ఖర్చు 3890 కోట్లు. ఇంత ఖర్చు పెట్టి 11 కీమీ మేర టన్నెల్ తవ్విస్తే ముఖ్యమంత్రి అబద్దాలు చెబుతున్నారని కవిత మండిపడ్డారు.సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారు. 8 మంది ప్రాణాలు చిక్కుకుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఉత్తరాఖాండ్‌లో టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి వాళ్లు ప్రాణాలతో బయటపడేవరకు అక్కడే ఉన్నారు. కానీ మన ముఖ్యమంత్రికి సోయి లేదు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదు. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రభుత్వం స్పందించలేదు. మెఘా కృష్ణా రెడ్డి కడుతున్న ప్రాజెక్టుల గురించి మాట్లావద్దన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. సుంకిశాల ప్రాజెక్టు మీద ఒకరు ఆర్టీఐ వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి జవాబు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది అని కవిత గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా కాంట్రాక్టర్లు ముఖ్యమా..? ప్రధానిని కలిసిన వెంటనే బీఆర్ఎస్ పని ఖతమని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికారు. మరి వీటన్నింటికి మా కుటుంబానికి, మా పార్టీకి సంబంధం ఏంటి..? ఇది కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై సీఎం కుట్ర పన్నడమే కానీ మరొకటి కాదు. సంబంధం లేని సంఘటనల గురించి ప్రధానిని కలిసిన తర్వాత సీఎం మాట్లాడారు. దీన్ని బట్టే కుట్ర జరుగుతున్నట్లు అర్థమవుతున్నదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

**రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రి..**

ప్రధాని నరేంద్ర మోదీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి కలిసి పని చేస్తున్నారు.. ఆయన ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ విషయంలో బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారు. అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ ఎనుముల రేవంత్ రెడ్డి. బీజేపీ నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారు. మేము వాస్తవాలు బయటపెట్టగానే బీజేపీ నాయకులు మమ్మల్నే విమర్శిస్తారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైంది. ప్రధానిని కలిసిన తర్వాత కేసీఆర్, కేటీఆర్‌పై కేసులు పెడుతామని రేవంత్ రెడ్డి అంటున్నారు. లేనిపోని విషయాలు తెచ్చి మాకు అంటగడుతున్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడమే తప్పా సీఎంకు ఇంకో ఆలోచన లేదు అని కవిత మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లతో కూడిన కుటుంబం. మేము ఎప్పుడూ ప్రొటోకాల్‌ను ఉల్లంఘించలేదు. కానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇంచార్జి అని సీఎం చెప్పుకున్నారు. పార్టీ పరంగా ఇంచార్జి అయితే మాకు ఇబ్బంది లేదు.. కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారు. తిరుపతి రెడ్డికి కలెక్టర్ ఎందుకు ఎదురెళ్లి స్వాగతం చెబుతున్నారు. రాజ్యాంగేతర శక్తులను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లు కదా..? మా కుటుంబంలో అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికయ్యి ప్రజాసేవ చేస్తున్నాం. ముఖ్యమంత్రి సోదరులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుమ్మడి నర్సయ్య వంటి మహోన్నతమైన వ్యక్తిని గేటు బయట నిలబెట్టి రేవంత్ రెడ్డి తన అహంకారాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలన్నది సీఎం దురాలోచన. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి తెలంగాణకు రక్షణకవచంగా ఉన్న బీఆర్ఎస్ పై కుట్రలు చేస్తున్నాయి. న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారు. భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. దుబాయ్‌లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చిందని కవిత గుర్తు చేశారు.

## ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు సీఎం రేవంత్ నిరూపించాలి: కిషన్‌రెడ్డి సవాల్

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

"సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?" అని కిషన్‌రెడ్డి నిలదీశారు

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు.. హెచ్‌సీఎల్ న్యూ క్యాంపస్ ఓపెనింగ్‌లో సీఎం రేవంత్

ఉద్యోగ కల్పనలో నంబర్ వన్‌గా నిలిచామన్న ముఖ్యమంత్రి, ఈ విషయం గర్వంగా చెబుతున్నామన్నారు.హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీ మారుస్తానని చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రెండుసార్లు దావోస్ టూర్‌లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు జరిగాయన్నారు.

ఆనాడు తాను చెప్పిన మాటలు ఇప్పుడు అక్షరాలా సాధ్యమైందని నమ్ముతున్నట్లు చెప్పారు సీఎం. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదన్నారు. ఈ విషయం తాను చెప్పినప్పుడు కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశామన్నారు.

రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నట్లు వివరించారు. ప్రపంచంలో అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించామన్నారు. అలాగే ప్రపంచంలో అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా–2025 సదస్సును ఘనంగా నిర్వహించామన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాలు రెండు వైపులా పదునున్న కత్తిలాంటివి : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

బెంగళూరులో నిర్వహించిన ఎంట్రప్రెన్యూర్ టెక్ అండ్ ఇన్నోవేషన్ సమిట్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. టెక్నాలజీ ప్రపంచాన్ని మలచడంలో ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా నూతన ఆవిష్కరణలు సాగాలని, సాంకేతికత అభివృద్ధి కావాలి, కానీ అది సమాజానికి మేలు చేయాలి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, కానీ ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు, నైతిక విలువలు నిలకడగా ఉండాలి. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ , ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచాన్ని మార్చగలవని కేటీఆర్ తెలిపారు.

రేడియోలు మాయమయ్యాయి, టీవీలు వచ్చాయి, ఇప్పుడు పాడ్‌కాస్టుల హవా. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ మానవ అవసరాలు ఎప్పటికీ మారవు. సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించకపోతే అది ప్రమాదకరమవుతుంది. భవిష్యత్తు నిర్మాణం అంటే కేవలం రేపటి రోజుల్లో జీవించడం కాదు.. రేపటిని నిర్మించడం. ఇదే స్ఫూర్తితో సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ అభివృద్ధి జరగాలి. డ్రోన్స్ వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చగలవు.. అదే డ్రోన్స్ విధ్వంసానికి ఉపయోగిస్తే అది ప్రమాదకరం. అందుకే ప్రతి టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితంతో పెనువేసుకుంటున్న కొద్దీ.. సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. టెక్నాలజీ సామర్థ్యం అధికంగా ఉన్న యువత సైబర్ నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారో ఆలోచించాలి. సైబర్ నేరాలపైన కేవలం ఒక కాలర్ ట్యూన్ పెట్టి ఆపలేము. అంతేకాక, ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వలన జరుగుతున్న దుష్పరిణామాలను ఆపడం ప్రభుత్వాలు నడిపే వారికి పెద్ద సవాలుగా మారిందని కేటీఆర్ అన్నారు.

సాంకేతిక అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి రోజూ భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాటి విద్యుత్, వాటర్ వినియోగంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు. అంతేకాక, టెక్నాలజీ వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావం గురించి తగిన అధ్యయనం లేకుండా ముందుకు వెళితే భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుంది. ఐఓటీ, మొబైల్ యాప్‌లు, డేటా స్టోరేజ్ ఇవన్నీ పెరుగుతున్నాయి. కానీ, అవి ఎంతగా పర్యావరణ భంగాన్ని కలిగిస్తున్నాయో ఆలోచించాలి. ప్రస్తుతం తమ మాతృభాషల పట్ల జరుగుతున్న వివక్ష గురించి మాత్రమే కాకుండా టెక్నాలజీ తెలిసినవారు టెక్నాలజీ తెలవని వారు అని సమాజంలో ఏర్పడుతున్న సరికొత్త విభజనపైన దృష్టి సారించాలి. టెక్నాలజీ నిరక్షరాస్యత ఉన్న జనాభాకి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించాలి. డిజిటల్ విభజన పెరుగుతున్నకొద్దీ సమాజంలో మరింత విభజన వస్తుంది.. టెక్నాలజీ అందరికీ సమానంగా అందినప్పుడే సమాన అవకాశాలు ఏర్పడతాయని కేటీఆర్ తెలిపారు.

## ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..?

మొదటి పేజీ తరువాయి

### : హరీశ్‌రావు

ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు.

ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే మాపై రేవంత్ విమర్శలు: కేటీఆర్



ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనలో అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే తమపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సీఎం వ్యవహార శైలి ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుందని వ్యాఖ్యానించారు.

"పదేళ్లు ఆగిన ప్రాజెక్టును జాగ్రత్తలు తీసుకోకుండా, నిపుణులను సంప్రదించకుండా ప్రారంభించారు. అవినీతి సొమ్ము కోసం పాత యంత్రాలతో పనులు చేపట్టారు. రేవంత్‌రెడ్డి ధనదాహం వల్లే టన్నెల్‌లో 8 మంది చిక్కుకున్నారు. కావాలంటే ఆయన ఎలాంటి విచారణలైనా చేసుకోవచ్చు" అని కేటీఆర్ అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు - రంగంలోకి 'మార్కోస్ కమాండోలు'

టన్నెల్‌లో జీరో పాయింట్ దగ్గర రెస్క్యూ ఆపరేషన్ పనులు కొనసాగిస్తున్నాయి. శిథిలాలను తొలగించే ప్రయత్నాల్లో రెస్క్యూ బృందాలు నిమగ్నమయ్యాయి. అయితే సహాయ చర్యల్లో మార్కోస్ కమాండోలు(ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్) కూడా భాగమయ్యాయి.

మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్లో 2,3 రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అవుతుందన్నారు. కార్మికులను గుర్తించేందుకు పదకొండు విభాగాలు పని చేస్తున్నాయని తెలిపారు. గుర్తింపు పొందిన నిపుణులతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని%ొ% కూలిపోయిన మట్టిని త్వరగా త్వరగా తీసివేస్తామని తెలిపారు.ఆ తర్వాత 2, 3 నెలల్లోనే పనులు పునఃప్రారంభిస్తామని స్పష్టం చేశారు.ఎస్ఎల్బీసీ ప్రమాదంపై బీఆర్ఎస్ ఓవరాక్షన్ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో ఆరుగురు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగిందన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోయారని%ొ% కేసీఆర్ కనీసం అక్కడికి వెళ్లలేదని గుర్తు చేశారు. మాసాయిపేటలో చిన్నారులు ప్రాణాలు కోల్పోతే కేసీఆర్ కనీసం అడుగు కదపలేదన్నారు. ఇప్పుడు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ఘటనపై రాజకీయం చేయటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ టికెట్ నాకొద్దు.. టీ కాంగ్రెస్ లో జగ్గారెడ్డి బిగ్ ట్విస్ట్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల దృష్టి అంతా ఈ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల చుట్టే తిరుగుతోంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు ఎమ్మెల్సీ పదవి ముఖ్యం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలు నన్ను గెలిపించినా...ఓడించినా లాభమే చేస్తున్నారన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చే ప్రాధాన్యతతో తృప్తిగా ఉన్నానని, ఎమ్మెల్సీ కావాలని అడగలేదు..అడగబోను అన్నారు. తనకు బదులుగా కమ్మ సామాజిక వర్గానికి 30 ఏళ్లుగా ఎలాంటి పదవి లేకుండా అండగా నిలబడిన కుసుమ కుమార్, ముప్పై ఏళ్లుగా గాంధీ భవన్‌కు సేవలు చేస్తున్న కుమార్ రావుకి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే బాగుంటుందని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ లో యాక్టివ్ పాలిటిక్స్ కోసం:

సంగారెడ్డిలో నా ఓటమి నా భార్య నిర్మలకు చైర్మన్ అయ్యే వెసులుబాటు వచ్చింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ కుమార్ 30 ఏళ్లుగా ఎలాంటి పదవీ లేకుండా ఉన్నాడని ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లానని, మరోసారి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నాన్నారు. కమ్మ సామాజిక వర్గం సెటిలర్స్ కు అవకాశం ఇస్తే జీహెచ్ఎంసీ ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లో కలిసి రావొచ్చన్నారు. ఉత్తమ్ పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారు. ఉత్తమ్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన రేవంత్ సీఎం అయ్యాడు.. పొన్నం మంత్రి అయ్యాడు.. ఈ సారి ఎమ్మెల్సీగా జెట్టికి ఇవ్వాలని జగ్గారెడ్డి సూచించడం ఆసక్తిగా మారింది. హైదరాబాద్ లో యాక్టివ్ పాలిటిక్స్ ఉండాలంటే జెట్టి కుసుమ కుమార్ కు అవకాశం ఇవ్వాలన్నారు. కులం ప్రాతిపదికన కాకుండా.. పార్టీకి సేవలు అందించిన వ్యక్తులకు ఎమ్మెల్సీగా అవకాశం ఉండాలన్నారు.

## ముగిసిన 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు.. అత్యధికంగా పెద్దపల్లిలో పోలింగ్..

తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి గంటలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. 4 గంటల లోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం ఇచ్చారు. పెద్దపల్లిలో అత్యధికంగా 77.95 శాతం పోలింగ్ నమోదైంది. నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 90 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఉదయం నుంచి పోలింగ్?లో టీచర్లు భారీగా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలింగ్ 80 శాతం దాటింది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా 80 శాతం దాటింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్?లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నల్గొండ అర్జాల బావి దగ్గర స్ట్రాంగ్ రూంలకు బ్యాలెట్ బాక్సులు తరలించారు. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందగొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు క్యూ కట్టారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఒకట్రెండు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లతో పాటు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 15 జిల్లాలకు ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులను బుధవారం డిస్ట్రిబ్యూట్ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు.

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు స్పెషల్ క్యాజువల్ లీవ్ వర్తించే విధంగా వెసులుబాటు కల్పించారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీల్లో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు అనుమతి, వెసులుబాటు ఇవ్వడం గమనార్హం.

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 3,55,159 మంది ఓటర్లు ఉండగా, ఈ స్థానంలో 56 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే పోటీ నెలకొంది. ఇక మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ –టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ ఉంది.

## తాడు బొంగరం లేనోళ్లే ఎదుగుతున్నారు.. మీరెలా ఉండాలి - ఈటల

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలని దీనికి హైదరాబాద్ పెద్దన్న పాత్ర పోషించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు మా ఎంపీలు అందరం మద్దతుగా ఉంటామన్నారు. బీఎస్ఎన్ఎల్ గొప్ప సంస్థగా ఎదగడానికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని టెలికాం విభాగంలో మేమే సుప్రీం అనే భావనకు బీఎస్ఎన్ఎల్ రావాలన్నారు. తాడు బొంగరం లేని సంస్థలు ఎదుగుతున్నప్పుడు, ఇన్ని ఆస్తులు ఉండి, ఇంతమంది మాన్ పవర్ ఉన్నప్పుడు మనం ఎందుకు ఎదగడం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు బాగుపడాలనేది ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన అని చెప్పారు. మనం ఎలక్ట్రానిక్ యుగంలో ఉన్నామని గవర్నమెంట్ పాలసీలు ఎలా ఉన్నా మీ ఇన్నోవేషన్, కమిట్మెంట్, ప్రయత్నం ఉండాలని అది ఉంటే మీకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. లాభనష్టాల కోసం కాకుండా సర్వీస్ ఓరియెంటేషన్ తో పనిచేసే సంస్థ బీఎస్ఎన్ఎల్ అన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలు, వారికి అప్పగించేలా
### ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ చూపాలి




మోత్కూర్ 27 ఫిబ్రవరి( క్రాంతి న్యూస్)జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలు ఇప్పటికీ అందని ద్రాక్షగా మారాయని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. బుధవారం మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావికి వెళ్లే రోడ్డులో, సర్వే నంబర్ 161లోని ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు వారికి అప్పగించలేదని తెలిపారు. అధికారికంగా పట్టాలు ఇచ్చినా, స్థానిక రాజకీయ నాయకులు అడ్డుపడుతున్నారని, విమర్శించారు. మోత్కూర్ మున్సిపాలిటీలో బస్ డిపో ఏర్పాటుకు అధికారులు సుముఖంగా లేకున్నా, బస్ డిపో పేరు చెప్పి జర్నలిస్టులకు ఇండస్థలాలు అందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకుని, జర్నలిస్టులకు వారి హక్కైన ఇండ్ల స్థలాలను అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని, వారికి ప్రభుత్వం పూర్తిగా న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పసునూరి చంద్రా రెడ్డి, పానుగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన
### ఎమ్మెల్యే సామేలు



మోత్కూర్ 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలో పాలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎడ్ల పోచమ్మ చనిపోయినందున పోచమ్మ గారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ఆర్థిక సహకారం అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈరోజు కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు,మాజీ ార్×జ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంచర్ల యాదగిరి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య,మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, గ్రామశాఖ అధ్యక్షులు అంతటి వెంకన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం యాదిరెడ్డి, కొంపెల్లి గోరయ్య, బద్దం సత్తిరెడ్డి,ముప్పిడి నర్సయ్య,కొసన ఉప్పలయ్య, ముక్కెర్ల మహేష్, ఆళ్ళ నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల స్థాయి సమావేశం జయప్రదం చేయండి



పర్వతగిరి, 27 ఫిబ్రవరి ( క్రాంతి న్యూస్ ): పర్వతగిరి మండల కేంద్రంలో ఈనెల.28 న తేదీన ఉదయం.11 గంటల 30 నిమిషాలకు జరుగు తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామంలోని అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య జిల్లా స్థాయి నాయకులు హాజరవుతున్నారు. ఇట్టి సమావేశంలో భవిష్యత్తు కార్యక్రమం పై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఈదులకంటి మహిపాల్ రెడ్డి

రాయపర్తి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): మండలం లోని మైలారం గ్రామానికి చెందిన జక్కుల గణేష్ తాత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఈదులకంటి మహిపాల్ రెడ్డి ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పరుపాటి రాజేందర్ రెడ్డి, సంది మహేందర్ రెడ్డి, బైరి రమేష్, దుండి అన్వేష్, జక్కుల కొమురయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, 27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మండలం లోని బురాన్ పల్లి గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల సుధాకర్ తండ్రి పిట్టల సోమయ్య, మండల కేంద్రము లోని అంబేద్కర్ కాలనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత రాకేష్ తండ్రి ఐత ఎల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఆయా గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్, లేతకుల రంగారెడ్డి, ఐత కుమార్, ముద్రబోయిన సుధాకర్, ఎండి ఆశ్రఫ్ పాషా, చందు రాము యాదవ్, చందు సతీష్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోళ్లకల్ శంభుని గుడి మహాశివరాత్రి ఉత్సవాలలో ప్రతిభా కనబరిచిన మహిళలకు బహుమతుల
### ప్రధానం చేసిన ట్రస్ట్ చైర్మననాగపూరి రాజగౌడ్

పర్వతగిరి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): బుధవారం రాత్రి ఘనంగా రోలకల్ శంభుని గుడి లో శివరాత్రి ఉత్సవాలు జరిగాయి. ఈ మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా క్రీ,శే, శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చాలామంది మహిళలు ఉత్సవంగా పాల్గొన్నారు.ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు క్రీ, శ్, నాగపూర్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ఉత్సవంగా మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యాన్ని నిర్వహించడానికి సహకరించిన రోళ్లకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతులు మూడు దేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల్ ద్వితీయ బహుమతి పొందిన మహిళలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, గుగులోత్ శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు పొందారు.



## పేద కుటుంబానికి బట్టల వితరణ

ఇనుగుర్తి,27ఫిబ్రవరి(క్రాంతిన్యూస్ ): మండల కేంద్రంలోని పేదలకు జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో బట్టలు వితరణ చేశారు. ఇనుగుర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్సాంపల్లి వీరమ్మకు, తన కుమారుడు వెంకటేష్ కు బట్టలు వితరణ చేశారు. ఈ వితరణ లో సంస్థ డైరెక్టర్ సక్రుబాయి, కోఆర్డినేటర్ నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, నరేష్ పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి వాలిబాల్ పాట్టిలో విజేతలకు జాటోత్ చేతన్య నాయక్ జ్ఞాపకార్ధం 10,000/-అంధజేసినా కాంగ్రెస్ మండల పార్టీ 'అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



పర్వతగిరి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): పర్వతగిరి మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతాప్ యువత అద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలిబాల్ పొట్టిలో పర్వతగిరి టీమ్ జాఫరగడ్ టీమ్ పై విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ వీక్షించడానికి ముక్య అతిదిగా కాంగ్రెస్ మండల పార్టీ 'అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్ టి అద్యక్షులు బాణోత్ భాస్కర్ నాయక్ పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్ పుర ప్రముఖులు హాజరైనారు. మోదటి భాహుమతిగా పర్వతగిరి బృందనికి జాతోత్ చేతన్య నాయక్ జ్ఞాపకర్ధం 10,000/–రూపాయల నగతు మరియు కప్పు మండల పార్టీ అధ్యాక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అందించి యువతకు ఎల్లవేళలా అండగా వుంటానని సహాయ సహకరలు ఆంధిస్థానని క్రీడలను ప్రోత్సహిస్తాన నీ క్రీడాకారులకు నావంతు సాయం ఎప్పుడు వుంటుంధని తేలిపారు. రెండవ భహుమతి జాఫర్గడ్ బృందం 5000రూపాయల నగతు మరియు కప్పు ప్రతాప్ యూత్ సీనియర్ ప్లేయర్స్ అందించారు. ముడవ భహుమతి పంథిని టీమ్ 2000 రూపాయల నగతు మరియు కప్పు మండల ఎస్ టి అధ్యాక్షులు బాణోత్ భాస్కర్ నాయక్ ప్రధానం చేసారు. మ్యాన్ ఆఫ ద మ్యాచ్ ఎర్రం సిద్దార్థ్ 500 నగతు పట్టన అధ్యక్షులు కుసం రాంచందర్ అందించారు. ఈ కార్యక్రమంలో ముక్కెర సుధాకర్, వంగ సాయికృష్ణ కొమ్ము రమేష్, జంగా సారంగపాణి, మురళి, శ్రీశైలం, గరుగు రాజు, శ్రీకాంత్, భాస్కర్, మల్లేశం మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు

## యశ్వీత కు ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): మండలం లోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన కీ,శే,నారబోయిన మధుసూదన్ కుమార్తె యశ్వీత సారి ఫాంక్షన్ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తన ప్రతినిధులతో 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయగాఈ సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, ఎండీ యూసఫ్, దీకొండ సంతోష్, తదితరులు అందజేశారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## ఏపీలో ఉగాది పండుగ నుంచి
# కొత్త కార్యక్రమం..

### వారికి నో ఛాన్స్..!



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పాలనలో కొత్త కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పేదలను ఆదుకునేందుకు ఉగాది పండగ నుంచి పీ4 (పబ్లిక్–ప్రైవేటు–పీపుల్స్–పార్ట్‌నర్‌షిప్) అనే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఈ పీ4 కార్యక్రమం గురించి తాజాగా సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉగాది పండుగ రోజున ఈ పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రంలోని పేదలకు ప్రభుత్వం అండగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి.. వారికి ప్రభుత్వం నుంచి ఇప్పుడు అందే పథకాలకు అదనంగా సాయం చేయనుంది. అయితే ఈ కార్యక్రమం నుంచి ఎవరిని మినహాయించాలి అనేది తాజాగా సీఎం వెల్లడించారు. ఈ ఏడాది ఆగస్ట్ నెల నాటికి రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలను గుర్తించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా పైలట్ ప్రాజెక్ట్ కింద 4 గ్రామాల్లో పీ4 కార్యక్రమ అమలు గురించి అధికారులతో సమావేశం అయ్యారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5869 కుటుంబాలకు లబ్ధి చేసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.

పేదల సాధికారత, ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమాజంలో పేదలకు ప్రభుత్వం అండగా ఉండటమే ఈ పీ4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తేల్చి చెప్పారు. అందుకోసమే ఈ పీ4 కార్యక్రమం కోసం నిర్మాణాత్మక, స్థిరమైన విధానం ఉండాలని స్పష్టం చేశారు. అర్హత ఉన్న కుటుంబాలను డేటా బేస్, హౌస్ హోల్డ్, గ్రామసభ ద్వారా గుర్తించాలని అధికారులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో 2 ఎకరాల మాగాణి.. 5 ఎకరాల మెట్ట భూములు ఉన్న వారికి ఈ పీ4 కార్యక్రమం నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అధికారులకు వెల్లడించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లించేవారు, కారు ఉన్న వారు, 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తున్న వాళ్లను ఈ పీ4 కార్యక్రమం కింద అర్హులు కారని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చి చెప్పారు.

అంతేకాకుండా మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి కలిగి ఉన్న వారు, ఆర్థికంగా ఉన్న కుటుంబాలను ఈ కార్యక్రమం నుంచి తప్పించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలపై సర్వే చేస్తున్నట్లు తెలిపిన ముఖ్యమంత్రి.. ఇప్పటికే అందుతున్న పథకాలకు అదనంగా ఈ పీ4 ద్వారా పేదలకు అదనంగా సాయం అందుతుందని వెల్లడించారు.

## వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్
# ఇంటికి పోలీసులు

వైసీపీ నేత, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు అనంతపురంలో ఉన్న గోరంట్ల ఇంటికి వెళ్లారు. పోక్సో కేసులో బాధితురాలి పేరును.. ఒక ఇంటర్వ్యూలో గోరంట్ల మాధవ్ చెప్పారంటూ నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని విజయవాడ పోలీసులు పేర్కొన్నారు. వచ్చే నెల 5వ తేదీన విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 35/3 ప్రకారం.. గోరంట్ల మాధవ్‌కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ 72, 79 సెక్షన్ల కింద గోరంట్ల మాధవ్‌పై కేసు నమోదు చేశారు. గతేడాది నవంబర్ 2వ తేదీన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి.. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోరంట్ల మాధవ్‌పై కేసులు పెట్టారు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా పోక్సో కేసులో బాధితురాలిగా ఉన్న బాలిక పేరు గోరంట్ల మాధవ్ చెప్పారని వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అయితే గోరంట్ల మాధవ్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయనే వార్తలు రావడంతో భారీగా వైసీపీ శ్రేణులు ఆయన ఇంటికి చేరుకోవడంతో అక్కడ తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొంది.

ఇక తనకు విజయవాడ పోలీసులు నోటీసులు ఇవ్వడంపై.. కూటమి ప్రభుత్వంపై గోరంట్ల మాధవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మీరు చేసేవి గుర్తు పెట్టుకోండి అంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు సవాల్ విసిరారు. త్వరలోనే రాష్ట్రంలో అంతర్యుద్ధం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం కావాలనే ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి.. వైసీపీ నేతలను ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు. గోరంట్ల మాధవ్‌పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ నోటీసులు ఇచ్చారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కావాలని పెట్టిన కేసు ఇది అని తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛను, హక్కును కూటమి ప్రభుత్వం హరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రమంతటా భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు.

ఇక మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారని.. అయితే ఆరోజు



తనకు వేరే షెడ్యూల్ ఉంటే.. మరోరోజు వస్తానని కోరుతానని చెప్పారు. లేకపోతే అదే రోజు తన లాయర్‌తో కలిసి విచారణకు హాజరవుతానని గోరంట్ల మాధవ్ స్పష్టం చేశారు.

# 3 బ్యాంకులకు షాకిచ్చిన ఆర్బీఐ..




### - లిస్టులో ఏపీ గుంటూర్ డిస్ట్రిక్ట్ బ్యాంక్.. - అసలేం జరిగిందంటే?

దేశంలోని అన్ని బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలకు నియంత్రణ సంస్థగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇక ఇవన్నీ ఆర్బీఐ కనుసన్నల్లోనే పనిచేస్తుంటాయి. ఆర్బీఐ అనుమతులు, అంగీకారంతోనే కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇంకా.. బ్యాంకులు, న్బఫ్సీ ల కోసం ఆర్బీఐ ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందిస్తుంటుంది. ఈ నియమ నిబంధనలకు లోబడి అవి పనిచేయాల్సి ఉంటుంది. ఇక వాటిని పట్టించుకోకుండా నిబంధనల్ని ఉల్లంఘించినట్లయితే ఆర్బీఐ చర్యలు కూడా తీసుకుంటుంది. ఇక్కడ చర్యలు పలు రకాలుగా ఉంటాయి. ఎక్కువగా జరిమానాలతో సరిపెట్టినా.. కొన్ని సార్లు సమస్య తీవ్రంగా ఉన్నట్లయితే అప్పుడు ఏకంగా బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసే అవకాశమూ ఉంటుంది.

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా శక్తికాంత దాస్ ఉన్న సమయంలో.. చాలా దూకుడుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, బజాజ్ సహా చాలా ప్రముఖ సంస్థలపైనా చర్యలు తీసుకుంది ఆర్బీఐ. నిబంధనల్ని ఉల్లంఘిస్తే ఎవర్నీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. అయితే ఇప్పుడు 3 సహకార బ్యాంకులకు ఆర్బీఐ ఝలక్ ఇచ్చింది. నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో మూడింటికీ జరిమానా విధించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఒక బ్యాంకు ఉంది.

అది గుంటూర్ డిస్ట్రిక్ కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ బ్యాంకింగ్ నియంత్రణ చట్టం - 1949 సెక్షన్ 36, సెక్షన్ 56 కింద నిబంధనల్ని ఉల్లంఘించినందుకు రూ. 50 వేల జరిమానా విధించినట్లు తెలిపింది. ఈ మేరకు ఆర్బీఐ సర్క్యులర్ విడుదల చేసింది. ఇక్కడ ఆర్బీఐ మార్గదర్శకాల్ని పట్టించుకోకుండా బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు తన అకౌంట్లు, బ్యాలెన్స్ షీట్ వివరాల్ని ప్రచురించలేకపోయింది. ఇదే సమయంలో కాపీలను ఆర్బీఐ, నాబార్డ్‌లకు అందించడంలోనూ విఫలమైంది. ఈ నేపథ్యంలో.. ఆ బ్యాంకుకు జరిమానా ఎందుకు విధించకూడదో ప్రశ్నించి.. బ్యాంక్ రిప్లై అనంతరం జరిమానాతో సరిపెట్టింది.

ఈ బ్యాంకుకు ఇప్పుడు జరిమానాతో సరిపెట్టింది గానీ.. ఇలాంటివే పునరావృతం అయితే కఠిన ఆంక్షలు తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకొన్ని సార్లు బ్యాంక్ లైసెన్సులు రద్దు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఆర్బీఐ ఎక్కువగా.. సహకార బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులపైనే చర్యలు తీసుకుంటుంటుంది. వీటిల్లో మూలధన నిల్వలు తక్కువగా ఉండటమే కారణం. గుంటూర్ డిస్ట్రిక్ట్ బ్యాంకుతో పాటు.. ఆర్బీఐ మహిళా సహకారి బ్యాంకు (వడోదరా, గుజరాత్), గుల్బర్గా అండ్ యాద్‌గిర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులపైనా (కర్ణాటక) చర్యలు తీసుకుంది. వీటికి వరుసగా రూ. 25 వేలు, రూ. 50 వేల చొప్పున జరిమానా విధించింది.


# వెంకయ్య నాయుడి మనవడి పెళ్లిలో మంద కృష్ణకు అవమానం జరిగిందా?

### కంచాల్లో ఈ తేడాలెందుకు..?

**-ఇటీవల నెల్లూరు జిల్లాలో వెంకయ్య నాయుడి మనవడి పెళ్లి రిసెప్షన్**

**-ఈ కార్యక్రమానికి హాజరైన లోకేశ్, మంద కృష్ణ తదితరులు**

**-భోజనాల సమయంలో ఎంఆర్పీఎస్ నేతకు అవమానం జరిగిందని ప్రచారం**





మంద కృష్ణ మాదిగ.. తెలుగునాట పరిచయం అక్కర్లేని నాయకుడు ఆయన. ఎస్సీ వర్గీకరణ కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారు. ప్రధాని మోదీ సైతం ఆయన్ను హత్తుకొని ఓదార్చారంటే ఆయన ఎంతటి పోరాటం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే ఆయనకు పద్మశ్రీ పురస్కారం వరించింది. తెలుగునాట పార్టీలకు అతీతంగా నాయకులు ఆయన్ను గౌరవిస్తారు. అలాంటి మంద కృష్ణకు అవమానం అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. అదేంటో చూద్దాం..

"ఇది జరిగింది వెంకయ్య నాయుడు మనవడి పెళ్లి లో...అయినా మంద కృష్ణ కె లేని బాధ మనకు ఎందుకు.... ??అయినా కు ఇస్తరాకు ల తినడం ఇష్టం ఏమో" అనే క్యాప్షన్‌తో బత్తాయి ముచ్చట్లు అనే ఫేస్‌బుక్ ఖాతాలో ఫిబ్రవరి 27న ఓ పోస్టు కనిపించింది. 8 సెకన్ల నిడివి ఉన్న వీడియోను యూజర్ పోస్టు చేశారు.

'దళిత నేత మంద కృష్ణ మాదిగ గారిని అవమానించిన లోకేష్' అనే క్యాప్షన్‌తో దాదాపు ఇలాంటి వీడియోనే ఫణీంద్ర కుమార్ పిల్లారిసెట్టి అనే యూజర్ ఫిబ్రవరి 26న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. నారా లోకేశ్‌కు రాగి కంచాలలో.. దళితుడికి విస్తరాకులో భోజనం! అని ఈ వీడియోపై థంబ్‌నెయిల్ పెట్టారు.

'దళిత నాయకుడు మంద కృష్ణ మాదిగ గారికి అవమానం' అనే క్యాప్షన్‌తో ఫణీంద్ర కుమార్ పోస్టు చేసిన వీడియోనే రాజ్ కుమార్ అనే యూజర్ సైతం ఫిబ్రవరి 26న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు.

వాస్తవమేంటి..?

వెంకయ్య నాయుడి మనవడి పెళ్లిలో మంద కృష్ణ మాదిగను అవమానించింది నిజమేనా? అని తెలుసుకోవడానికి సజగ్ టీమ్ దర్యాప్తు ప్రారంభించింది. వైరల్ అవుతోన్న వీడియోలోని కీ ఫ్రేమ్స్‌ను గూగుల్ ఇమేజ్ రివర్స్ సెర్చ్ చేయగా.. సోషల్ మీడియాలో దీనికి సంబంధించి మరిన్ని పోస్టులు కనిపించాయి.

"మనోడు అయితే బంగారు పళ్ళెం లో.. ఎంగిలి మెతుకులకు వచ్చిన వారికి ఇస్తరాకులో... అన్నట్లు ఏంటండీ ఈ అవమానం.. దళితులకు తీరని అవమానం చేసే మీరు.. పైగా మళ్ళీ దళితులకు అన్యాయం చేశారనీ ప్రత్యర్థులపై విర్రవీగే విటుల మాటలు ఎందుకు?" అనే క్యాప్షన్‌తో భోజనాల ఫొటోలను వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ అఫీషియల్ అనే ఎక్స్ ఖాతాలో ఫిబ్రవరి 26న పోస్టు చేశారు.

వియ్ వైఎస్సార్సీపీ 2029 అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలోనూ సంబంధిత పోస్టు కనిపించింది. ఇందులో చంద్రబాబు ఇలాకాలో మాదిగ నాయకుడి స్థానం అంటూ ఓవైపు లోకేశ్, వెంకయ్య భోజనాలు చేస్తున్న ఫొటో.. మరోవైపు మంద కృష్ణ భోజనం చేస్తున్న ఫొటోను పోస్టు చేశారు. కింద జగనన్న ఇలాకాలో మాదిగ నాయకుడి స్థానం అంటూ జగన్‌తో మాజీ ఎంపీ నందిగాం సురేశ్ దిగిన ఫొటోను పోస్టు చేశారు.

వెంకయ్య నాయుడు మనవడు విష్ణు-సాత్విక వెడ్డింగ్ రిసెప్షన్‌ను ఫిబ్రవరి 16న నెల్లూరు జిల్లాలోని వెంకటాచలంలో సమీపంలో ఉన్న స్వర్ణభారతి ట్రస్టులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన మీడియాలో వచ్చిన కథనాలను ఇక్కడ, ఇక్కడ చూడొచ్చు.

వెంకయ్య మనవడి వెడ్డింగ్ రిసెప్షన్‌కు నారా లోకేశ్ హాజరైన వీడియోను ఫిబ్రవరి 17న తెలుగుదేశం పార్టీ అధికారిక ఫేస్ బుక్ పేజీలో పోస్టు చేశారు. అయితే ఇందులో భోజనాలకు సంబంధించిన ఫుటేజీ లభ్యం కాలేదు.

వైఎస్సార్సీపీ నేత, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ ఫేస్ బుక్‌లో చేసిన పోస్టును సైతం సజగ్ గుర్తించింది. "ఒక పక్క లోకేష్ గారు , వెంకయ్య నాయుడు గారు వారికి సంబంధించిన వారికి రాగి ప్లేట్లులో బోజనం చేస్తుంటే ఒక పక్క దళిత సామాజికవర్గ నాయకుడికి మాత్రం ఏదో ఒక పక్కన కుర్చీ వేసి ఇస్త్రాకులు భోజనం పెట్టారు. ఇక్కడే పైన ఫోటోలలో అర్థం అవుతుంది దళితుల పైన వ్యత్యాసం చూయించేది ఎవరు దళితులని ప్రేమించి అక్కున చేర్చుకునేది ఎవరు అనేది. దళితులని ప్రేమించి గౌరవించే విషయంలో చంద్రబాబు కానీ లోకేష్ కానీ ఏ మాత్రం జగనన్నతో సరితూగరు" అనే క్యాప్షన్‌తో సురేశ్ ఓ ఫొటోను పోస్టు చేశారు.

మాజీ ఎంపీ షేర్ చేసిన ఫొటోను గమనిస్తే.. వెంకయ్య, లోకేశ్, దత్తాత్రేయ తదితరులు భోజనాలకు కూర్చొన్న పంక్తిలో మంద కృష్ణ కూర్చోలేదని అర్థమవుతోంది. అయితే ఆ రోజు మంద కృష్ణ మాదిగ తనతోపాటు వచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి భోజనం చేశారంటూ కోటి ప్రతిపాటి అనే యూజర్ మాజీ ఎంపీ సురేశ్ చేసిన పోస్టు కింద కామెంట్ చేశారు. కామెంట్‌లో భాగంగా ఓ ఫొటోను కూడా ఆయన పోస్టు చేశారు. ఈ ఫొటో చూస్తే.. మంద కృష్ణ పక్కన కొందరు కూర్చొని ఉండటాన్ని గమనించొచ్చు.

వెంకయ్య నాయుడి మనవడి రిసెప్షన్లో మంద కృష్ణ మాదిగ పాల్గొన్న ఫొటోలను కోటి ప్రతిపాటి ఫేస్‌బుక్ పోస్టు చేయగా.. ఈ పోస్టును జాతీయ నాయకుడు మంద కృష్ణమాదిగ అనే ఫేస్‌బుక్ ఖాతా నుంచి రీపోస్టు చేశారు. జాతీయ నాయకుడు మంద కృష్ణమాదిగ ఫేస్ బుక్ ఖాతా నుంచి సైతం దాని కింద నందిగం సురేశ్ పోస్టు కింద కామెంట్ చేశారు. ఆ రోజు మంద కృష్ణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిస సహపంక్తి భోజనం చేశారని స్పష్టం చేశారు. దీన్ని బట్టి మంద కృష్ణ అవమానం జరిగిందని ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం చేస్తున్నారని తేలింది.

ముగింపు:

సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా వెంకయ్య నాయుడి మనవడి రిసెప్షన్ వేడుకలో మంద కృష్ణకు అవమానం జరగలేదు. మంద కృష్ణ కావాలనే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. అంతే కానీ ఉద్దేశపూర్వకంగా ఆయనకు విస్తరాకులో భోజనాలు వడ్డించలేదు.



# “ఆదర్శ దంపతులు”



నిజంగా మేము దంపతులమే,
అన్యోన్య సంపదలమే.
ఎదురెదురుగా మాట్లాడుకుని
ముచ్చటగా
మున్నెల్లయింది తెలుసా!
మంచి చెడులు
ముచ్చటించుకుని వచ్చే
ఆదివారానికి ఆర్నెల్లు
అయింది.నిజంగా
మేము దంపతులమే
పడక గదిలో చెరొక
పాన్పునెక్కి సేద తీరుతాము.
చేతిలో సెల్లులతో
మా ఇల్లు ఎంత నిష్పబ్దమంటే.....పక్కింట్లో మంటలు మండినా సరే వంటింట్లో పోపు సప్పుడు లేకుండా కడుపునింపుకునే వడుపు తెలిసినోళ్ళము.
అన్యోన్యత వదిలేసి, ఆదర్శము కడిగేసి, ఆలోచనలు పుక్కిలించి, ఎదలేమున్నా.... వ్యదలేమున్నా... అరచేతిలోని సొల్లు దొరతోనే సావాసమంటూ సంసారాన్ని సారహీనం చేసుకున్న దంపతులము మేము. నిజంగా ఆదర్శ దంపతులము మేము

# జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక తెలంగాణ ప్రాంతానికి చెందిన ముగ్గురికి అవకాశం



వరంగల్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మికులపట్ల అవలంభిస్తున్న విధానాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు వేధికగా ఏఐసిసిటియూ 11వ జాతీయ మహాసభలు 24 ఫిబ్రవరి నుండి 26 వరకు నిర్వహించిన బహిరంగసభ తలకటోరా స్టేడియం న్యూఢిల్లీలో ప్రారంభించారు.
ఏఐసిసిటియూ జాతీయ మహాసభలు ఫిబ్రవరి 24,25 26 తేదీలలో న్యూఢిల్లీలో అన్నిరాష్ట్రాల ప్రతినిధులతో జయప్రదంగా జరిగాయి. భారతదేశంలో అన్నిరంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కీలకమైన కర్తవ్యాలు తీసుకోవడం జరిగింది. పలు తీర్మానాలు మహాసభలో ఆమోదించడం నూతన జాతీయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికజరిగింది. సభలో చివరిరోజున తెలంగాణ రాష్ట్రం నుండి నూతనజాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక ముగ్గురికి అవకాశం కల్పించారు. ఏఐసిసిటియు రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి యాదగిరి. రాష్ట్రకార్యదర్శి, రొయ్యల రాజు, ఉపాధ్యక్షుడు ఖాజా మొహినుద్దిన్ లు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికకు సహకరించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయఅధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక మెజార్టీతో గెలుపు ఖాయం

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి



నరసింహుల పేట 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ) ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం పి ఆర్ టి యు టి ఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధించబోతున్నారని పి ఆర్ టి యు టి ఎస్ నరసింహుల పేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ ఆశభావం వ్యక్తం చేసారు.... ఎమ్మెల్సీ అయిన వెంటనే



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు మంజూరు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, రాష్ట్ర బాధ్యులు కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఓ. వెంకటయ్య జిల్లా బాధ్యులు ఏ.వెంకట్ రెడ్డి, బి.నాగేష్ మండల బాధ్యులు టీ. మహిపాల్, పసునూరి శ్రీను, కే కరుణాకర్ పాల్గొన్నారు..

# చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): హనుమకొండ జిల్లా హనుమకొండ కేంద్రంలో ఆర్ ఇ సిదగ్గరలో తార గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ ప్రదర్శన అమ్మకం స్టాల్స్ లను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చేనేత హస్తకళలు పురాతనమైనవన్నారు. విభిన్నరూపాల్లో సంప్రదాయాలను దాటేచేనేత హస్తకళలనుఅందరూ ప్రోత్సహించి ఆదరించాలన్నారు. ప్రదర్శన ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుందనీ ప్రతిఒక్కరూ ప్రదర్శనను సందర్శించి ఉత్పత్తులను కొనుగోలు చేయాలనికోరారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి, సింగారపు రవిప్రసాద్, నాయకులు రఘుపాల్ రెడ్డి చేనేత హస్తకళల నిర్వాహకలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సరళిని పరిశీలించిన కొండేటి శ్రీధర్



వరంగల్,27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ) వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గురువారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు లోని 30 వ పోలింగ్ కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల దామెర మండలం లోని 28 వ బూత్ జడ్పీఎస్ఎస్ పరకాల మండలంలోని 27 వ బూత్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సహాయ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఉపాధ్యాయులకు పోలింగ్ స్లిప్పులు అందజేసి ఓటింగ్ సరళి గురించి వివరాలు తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల నియోజకవర్గ ప్రభారి కొండేటి శ్రీధర్, పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు, వారితో ఆత్మకూర్ లో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, శ్రీరామ్ రెడ్డి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, దామెరలో దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, మాదారపు రతన్ కుమార్, గన్ను సతీష్, సూర చందర్, పిట్టల రమేష్,కొట్టే రమేష్ తదితరులు పరకాలలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, ఆర్పి జయంత్ లాల్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, దగ్గు విజేందర్, కొలనుపాక భద్రయ్య, మేకల రాజీవీర్ మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, బాసాని సోమరాజు, పాలకుర్తి తిరుపతి, ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబూరావు ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉసిల్ల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముసిన ఎమ్మెల్సీ పోలింగ్

తొర్రూర్,27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో నేడు టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వివరాలు ఇలా ఉన్నాయి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నేడు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి 97% నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో



# రైస్ మిల్లులో అనుమానస్పద స్థితిలో బిహార్ హమాలీ మృతి..



నేలకొండపల్లి,27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): పద్మావతి శ్రీనివాస్ బాయిల్ రైస్ మిల్లులో బీహార్ కు చెందిన హమాలీ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.
నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి సమీపం లోని పద్మావతి శ్రీనివాస్ బాయిల్ రైస్ మిల్లులో బీహార్ కు చెందిన హమాలీ.
మహమ్మాద్ ఇంతియాజ్ (51) గురువారం మృతి చెందాడు. బీహార్ కు



చెందిన ఇంతియాజ్ గత కొంత కాలంగా మిల్లులో హమాలీ పనులు చేస్తున్నాడు. గురువారం తెల్లవారు జామున చూడగా, చనిపోయి ఉన్నాడు. మిల్లులోని వడ్లను స్టోర్ చేసే డ్రయర్ పై నుంచి కింద పడి చనిపోయినట్లు తెలుస్తుంది. కాగా అంత ఎత్తైనా డ్రయర్ ను ఎందుకు ఎక్కాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది. మిల్లు ఆడుతున్న సమయంలో కాకుండా రాత్రి సమయంలో మిల్లుకు ఎందుకు వచ్చాడు, అనే విషయం తెలియాల్సి ఉంది. మృతి పై మిల్లు యాజమానులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫోటో గ్రాఫర్ బండారు శ్రీను గౌడ్ కు చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ



కేసముద్రం,27 ఫిబ్రవరి క్రాంతి న్యూస్ ): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శీనుకు ఇటీవల పక్షవాతం వచ్చి వరంగల్ హాస్పిటల్ నుండి తిరిగి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.
అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇకనుండి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఫిజియోథెరపీ ద్వారా త్వరగా కోలుకుంటావని, ఇక నుండి అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు..



ఈ కార్యక్రమంలోచీకటి కిరణ్, బండారు గోపి పబ్బతి సారంగం, మోరపాక యాకయ్య, రేగుల వెంకటరమణ, ఎసల్ల సత్యనారాయణ, చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘనపూర్,27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ): స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్ వెంకన్న గురువారం జరిగిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిల్పూర్ మండల కేంద్రములోని పోలింగ్ కేంద్రం నెం.16 మరియు స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంములోని పోలీంగ్ కేద్రం.నెం.12 ను స్థానిక తహశీల్దార్లు సరస్వతి మరియు వెంకటేశ్వర్లుతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిర్దావర్లు వినీత్, శ్రీకాంత్, సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# రంజాన్ మాసంకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి...

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

మార్చి 2 నుంచి రంజాన్ నెల ప్రారంభమవుతున్న నేపథ్యంలో కార్పొరేషన్ అధికారులు అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతోపాటు, వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన నెల్లూరు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వై ఓ నందన్ కు ఫోన్ చేసి తగిన సూచనలు జారీ చేశారు. మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ఏర్పాటు చేయాలని, నమాజ్ ల కోసం వచ్చే ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్కడక్కడ లైటింగ్ ఇబ్బందులు ఉన్నాయని వాటి పైన కూడా దృష్టి సారించాలన్నారు.అనంతరం ఆయన రంజాన్ నెలకు సంబంధించి నెల్లూరు నగర డీఎస్పీ సింధు ప్రియతో ఫోన్లో మాట్లాడుతూ ముస్లిం సోదరులు తెల్లవారుజామున మూడు గంటల నుంచి మసీదులకు నమాజ్ ల కోసం వెళ్తుంటారని అలాగే రాత్రి 11 వరకు కూడా నమాజ్ లు ఉంటాయని వారికి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.....

KR TV క్రాంతి
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025
ఆరోగ్య క్రాంతి
epaper.krtvnews.com

# అధిక రక్తపోటుకు ఆయుర్వేదంతో చెక్!

హెల్త్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఆధునిక జీవనశైలి సమస్యల్లో బీపీ (అధిక రక్తపోటు) ప్రధానమైంది. బీపీని అదుపులో ఉంచుకోవడానికి ఆయుర్వేదం కొన్ని పరిష్కారాలను సూచిస్తున్నది. వీటిని రోజూ అనుసరిస్తూ, కొన్ని ప్రత్యేకమైన శ్వాస పద్ధతులను సాధన చేయాలి. ఇవి అధిక రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. ఆయుర్వేదం రక్తపోటు సమస్యకు వెంటనే పరిష్కారం చూపించదు కానీ, దీర్ఘకాలికంగా పనిచేస్తుంది. ఆరోగ్యం విషయంలో ఏ మార్పయినా సరే వైద్యుల సలహా మేరకే చేసుకోవాలి.



వెల్లుల్లి కషాయం : ఆయుర్వేదంలో వెల్లుల్లిని రక్తాన్ని పలుచన చేసేదిగా పరిగణిస్తారు. వెల్లుల్లిలో ఎలిసిన్ అనే మూలకం ఉంటుంది. ఇది రక్తనాళాలను వ్యాకోచింప చేస్తుంది. తద్వారా రక్త సరఫరా మెరుగుపడుతుంది. పొద్దునే పరగడుపున దంచిన వెల్లుల్లి రెమ్మను వేడినీటితో కలుపుకొని తాగాలి. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

నానబెట్టిన ఎండుద్రాక్షలు : ఎనిమిది నుంచి పది ఎండుద్రాక్షలను రాత్రంతా నానబెట్టాలి. వాటిని పొద్దునే పరగడుపున తినేయాలి. ఎండుద్రాక్షలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో అధిక రక్తపోటుకు ప్రధాన కారణమైన సోడియం స్థాయులను తగ్గించడంలో తోడ్పడుతుంది.

నూనెతో మర్దనా :శరీరాన్ని గోరువెచ్చటి నూనెతో మర్దనా చేయడం కూడా ఒత్తిడిని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది. రక్తపోటు నియంత్రణకు ఈ రెండే కీలకంగా వ్యవహరిస్తాయి. నువ్వుల నూనె, బాదం నూనె, బ్రాహ్మీ నూనె రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి, అధిక రక్తపోటును తగ్గిస్తాయి.

ఎలా చేయాలి?

కొద్ది మోతాదులో నూనె తీసుకుని తల, మెడ, పాదాలకు పట్టించాలి. ఓ అరగంటపాటు అలా వదిలేయాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి.

తులసి నిమ్మ నీరు : గోరువెచ్చటి నీటిలో తులసి, నిమ్మరసం కలుపుకొని తాగాలి. గుండె ఆరోగ్యానికి ఆయుర్వేదం చెప్పే రహస్యం ఇదే. తులసిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, ఒత్తిడిని తగ్గించే గుణాలు ఉంటాయి. ఇక నిమ్మరసం శరీరంలో పేరుకుపోయిన అధిక సోడియంను బయటికి

పంపించేస్తుంది.

ఎలా చేయాలి?

ఐదారు తులసి ఆకులను గోరువెచ్చటి నీటిలో



వేసుకోవాలి. సగం నిమ్మచెక్కను ఆ నీళ్లలో పిండేయాలి. ఈ నీటిని పరగడుపునే తాగేయాలి. ప్రాణాయామం మనసు విశ్రాంతి కోసం, రక్తపోటు సమతూకంలో ఉండటానికి ఆయుర్వేదం ప్రాణాయామాన్ని సూచిస్తుంది. ఇందులో రెండు శక్తిమంతమైన పద్ధతులు ఉన్నాయి.

శీతలి ప్రాణాయామం: నాడీ వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది. బీపీని వెంటనే తగ్గిస్తుంది.

అనులోమ విలోమం: ఈ రకం ప్రాణాయామం శరీరంలో ఆక్సిజన్ స్థాయులను సమతూకంలో ఉంచుతుంది. అధిక రక్తపోటు కారణంగా తలెత్తే ఒత్తిడిని తగ్గిస్తుంది.

ఇదీ దినచర్య!

ఆయుర్వేదం ప్రకారం అనారోగ్యకరమైన రోజువారీ అలవాట్లు శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అధిక రక్తపోటుకు దారితీస్తాయి. కాబట్టి, బీపీ స్థాయులు అదుపులో ఉండాలంటే దినచర్య సవ్యంగా ఉండాల్సిందే.

సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. లేత ఎండలో కాసేపు గడపాలి. రక్త ప్రవాహం సాఫీగా సాగిపోవడానికి ఇది మేలుచేస్తుంది.


నిర్దిష్ట సమయాల్లోనే తినేయాలి. ఉపాహారం వాయిదా వేయొద్దు.

డిజిటల్ తెరలకు ఎక్కువగా అతుక్కుపోవద్దు. రాత్రి నిద్రకు ముందు అతిభోజనం వద్దు.

రాత్రి పదిలోగా పడుకోవడం మంచిది.

# వేసవి తాపం నుంచి ఉపశమనం

## పొందాలంటే.. వీటిని తప్పక తీసుకోవాలి..!



హెల్త్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): వేసవి కాలం వచ్చేసింది. ఇంకా పూర్తిగా ఎండాకాలం ప్రారంభం కాలేదు. అయినప్పటికీ పగటి ఉష్ణోగ్రతలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. రోజు రోజుకీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ఆలోచిస్తున్నారు. ఇంకా వేసవి కాలం పూర్తిగా ప్రారంభం కాక ముందే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఇక మే నెల వస్తే సూర్యుని ప్రతాపం ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వేసవి కాలంలో సురక్షితంగా ఉండాలన్నా, వేసవి తాపం నుంచి ఉపశమనం పొందాలన్నా, ఎండ దెబ్బ బారిన పడకుండా ఉండాలన్నా.. శరీరాన్ని చల్లగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను పలు రకాల పండ్లు మనకు ఎంతో దోహదం చేస్తాయి. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని వేడి తగ్గుతుంది. శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందవచ్చు.

పుచ్చకాయలు..

మన శరీరాన్ని చల్లగా ఉంచడంలో పుచ్చకాయలు అద్భుతంగా పనిచేస్తాయి. మరీ పూర్తిగా ఎండాకాలం ప్రారంభం అయ్యే వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. పుచ్చకాయల్లో 92 శాతం వరకు నీరే ఉంటుంది. అలాగే ఈ పండ్లలో విటమిన్లు ఎ, బి6, సి, యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవన్నీ పోషణను అందివ్వడంతోపాటు ఎండ వేడి నుంచి మనల్ని రక్షిస్తాయి. శరీరం చల్లగా ఉండేలా చూస్తాయి. పుచ్చకాయను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే వేసవి తాపం నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఎండ దెబ్బ తగలకుండా ఉంటుంది. అలాగే కీరదోసలను కూడా ఇప్పటి నుంచే ఆహారంలో భాగం చేసుకోవాలి.

కీరదోస, కొబ్బరి నీళ్లు..

కీరదోసలలో 95 శాతం నీరు ఉంటుంది. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కీరదోసను తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవచ్చు. వేసవి తాపం నుంచి సురక్షితంగా ఉండవచ్చు. వేసవి కాలంలో మన శరీరంలోని ద్రవాలు సులభంగా ఆవిరైపోతుంటాయి. అందుకని నీళ్లను ఎక్కువగా తాగాల్సి ఉంటుంది. ఇక శరీరం కోల్పోయే ఎలక్ట్రోలైట్స్‌ను సమతుల్యం చేసేందుకు కొబ్బరి నీళు ఎంతో ఉపయోగపడతాయి. కొబ్బరి నీళ్లను సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్ రిచ్ డ్రింక్‌గా చెబుతారు. ఈ నీళ్లను వేసవిలో తాగుతుంటే శరీరం కోల్పోయిన ద్రవాలతోపాటు మినరల్స్ కూడా లభిస్తాయి. వేసవిలో చాలా మంది కూల్ డ్రింక్స్ ను తరచూ తాగుతుంటారు. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. వీటికి బదులుగా కొబ్బరి నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలో ఉండే వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది.

పుదీనా, మజ్జిగ..

పుదీనాలో శరీరాన్ని చల్లబరిచే గుణాలు ఉన్నాయి. మీరు తాగే నీటిలో పుదీనా రసం కలిపి తాగితే చాలు, శరీరం చల్లబడుతుంది. పుదీనా జీర్ణక్రియను సైతం మెరుగు పరుస్తుంది. శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. వేసవి కాలంలో కచ్చితంగా పెరుగు లేదా మజ్జిగను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటికి శరీరాన్ని చల్ల బరిచే గుణాలు ఉంటాయి. భోజనం చేసినప్పుడు లేదా ఇతర సమయాల్లోనూ చల్ల చల్లని పెరుగు లేదా మజ్జిగను తాగవచ్చు. అలాగే నిమ్మరసం మనకు తాజాదనాన్ని అందించడమే కాదు, శరీరాన్ని చల్లబరిచేందుకు కూడా పనిచేస్తుంది. నీటిలో నిమ్మరసం కలిపి తాగుతుంటే శరీరంలోని వేడిని బయటకు పంపించవచ్చు. అదేవిధంగా ఆకుపచ్చని కూరగాయలతోపాటు ఆకుకూరలను కూడా ఈ సీజన్ లో అధికంగా తీసుకోవాలి. దీంతో శరీరం వేడిగా మారదు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు రకాల ఆహారాలు శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

# ఈ 5 ప్రదేశాలలో నొప్పి వస్తే మీ కిడ్నీలు దెబ్బతిన్నట్లేనా..?

హెల్త్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):కిడ్నీలో ఏదైనా సమస్య ఉంటే.. దాని లక్షణాలు మొదట శరీరంలో నొప్పి రూపంలో కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, మీకు అకస్మాత్తుగా ఈ ప్రదేశాలలో తీవ్రమైన నొప్పి అనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని వెంటనే.. వైద్య నిపుణులను సంప్రదించాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రపిండాలు శరీరంలోని ముఖ్యమైన అవయవాలు.. ఇవి శరీరం నుంచి మురికిని తొలగించి రక్తాన్ని శుభ్రపరచడానికి పనిచేస్తాయి. కానీ మూత్రపిండాలలో ఏదైనా సమస్య ఉన్నప్పుడు, అది శరీరంలోని ఇతర భాగాలలో నొప్పిగా వ్యక్తమవుతుంది. కావున ఇలాంటి విషయాలపై అవగాహనతో ఉండటం ముఖ్యం.. మనం ఆరోగ్యంగా ఉండాలంటే.. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాలు దెబ్బతిన్న తర్వాత కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.. వీటిని సాధారణంగా ప్రజలు చిన్న నొప్పిగా పరిగణించి విస్మరిస్తారు.. చికిత్స కోసం సమయానికి వైద్యుడిని సంప్రదించరు.. దీనివల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుంది.

మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు శరీరంలోని ఈ



5ప్రదేశాలలో నొప్పి వస్తుంది.. నడుము ప్రాంతంలో..

మూత్రపిండాలలో సమస్య వచ్చినప్పుడు, మొదటి నొప్పి నడుములో కలుగుతుంది. ఈ నొప్పి సాధారణంగా పక్కటెముకల క్రింద.. మూత్రపిండాలు ఉన్న నడుము దిగువ భాగంలో సంభవిస్తుంది. మూత్రపిండాలలో వాపు లేదా ఏదైనా సమస్య ఉంటే, ఈ నొప్పి చాలా తీవ్రంగా మారుతుంది.

నడుము (సైడ్స్) పక్క ప్రాంతాలలో..

మూత్రపిండంలో వాపు లేదా రాళ్ల సమస్య ఉంటే, ప్రక్కల కూడా నొప్పి అనిపించవచ్చు. ఈ నొప్పి శరీరం.. రెండు వైపులా పక్కటెముకల చుట్టూ వ్యాపిస్తుంది. మూత్రపిండాలలో తీవ్రమైన సమస్య ఉంటే, ఈ నొప్పి శరీరంలోని ఒకటి కంటే ఎక్కువ భాగాలకు వ్యాపిస్తుంది.

కడుపు ప్రాంతంలో..


మూత్రపిండాలలో ఏదైనా సమస్య కారణంగా.. కడుపు నొప్పి కూడా రావొచ్చు.. మూత్రపిండాల పనితీరు ప్రభావితమైతే లేదా వాపు ఉంటే, తీవ్రమైన కడుపు నొప్పిని అనుభవించవచ్చు. ఈ నొప్పి కొన్నిసార్లు మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం కూడా కావచ్చు..

వృషణాల్లో నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే, నొప్పి కొన్నిసార్లు వృషణాల ప్రాంతానికి వ్యాపిస్తుంది. ఈ నొప్పి తీవ్రంగా ఉంటుంది, ముఖ్యంగా రాయి మూత్ర నాళంలో ప్రయాణిస్తున్నప్పుడు.. ఈ నొప్పి మరింత తీవ్రమవుతుంది..

తొడ ప్రాంతంలో నొప్పి..

మూత్రపిండాల సమస్యల వల్ల కలిగే నొప్పి తొడలకు వ్యాపించవచ్చు. ఈ నొప్పి ముఖ్యంగా రాయి లేదా ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే, నొప్పి తొడ ప్రాంతంతో సహా దిగువ శరీరానికి వ్యాపిస్తుంది.



మన క్రాంతి KR TV
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## నేను అలాంటి వాడిని కాదు..
## కఠిన చర్యలు ఉంటాయి: పాక్ హెడ్‌కోచ్

స్పోర్ట్స్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లో వరుస పరాజయాలతో.. కనీసం సెమీస్ కూడా చేరకుండానే నిష్క్రమించింది పాకిస్తాన్ క్రికెట్ జట్టు. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించడంతో ఇంటా బయటా రిజ్వాన్ బృందంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఈ నేపథ్యంలో హెడ్‌కోచ్ ఆకిబ్ జావేద్ సైతం ఆటగాళ్లపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డాడని.. ఘాటు వ్యాఖ్యలతో వారిని దూషించాడని స్థానిక మీడియాలో ప్రచారం జరుగుతోంది.

ఆటగాళ్లను గౌరవిస్తాను

ఈ వార్తలపై ఆకిబ్ జావేద్ తాజాగా స్పందించాడు. తానెన్నడూ ఆటగాళ్లను దూషించలేదని స్పష్టం చేశాడు. తమ జట్టులో కోచ్ ఆటగాళ్లను తిట్టే సంస్కృతి ఉందన్న మాట నిజమేనని.. అయితే, తాను మాత్రం అందుకు విరుద్ధమని తెలిపాడు. ఈ మేరకు.. "ఆటగాళ్లపై నేనెప్పుడూ అసభ్య పదజాలం వాడను.

గురువు పిల్లలను కొట్టడం, కోచ్ ఆటగాళ్లను తిట్టడం మా సంస్కృతిలో ఉంది. అయితే, నేను మాత్రం ఈ విధానాన్ని విశ్వసించను. ఆటగాళ్లను నేను గౌరవిస్తాను. కోచ్‌గా వారికి కావాల్సిన సాయం చేస్తాను. జట్టు ప్రయోజనాల కోసం కఠినంగా శ్రమించేలా చేస్తాను. అంతేగానీ.. తిట్టడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని ఆలోచించే రకం కాదు" అని ఈ మాజీ క్రికెటర్ పేర్కొన్నాడు.

అందుకే నిలకడ కూడా ఉండదు

ఇక చాంపియన్స్ ట్రోఫీలో పాక్ బ్యాటింగ్ వైఫల్యాల గురించి ప్రస్తావనకు రాగా.. "గత నాలుగేళ్లుగా మా క్రికెట్ బోర్డులో, జట్టులో చాలా మార్పులే జరిగాయి. సరైన, నిర్దిష్టమైన విధానాలు లేనప్పుడు నిలకడ కూడా ఉండదు.

మా ఆటగాళ్లను వేరే జట్ల ఆటగాళ్లతో పోల్చినపుడు వారి బోర్డులు ఏ విధంగా ఉన్నాయి? ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నాయి అన్న అంశాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. యాజమాన్యం నిలకడగా ఉంటే.. ఆటగాళ్లను కూడా మనం ప్రశ్నించే వీలు ఉంటుంది" అని పాక్ క్రికెట్ బోర్డు తీరుపై ఆకిబ్ జావేద్ పరోక్షంగా విమర్శలు సంధించాడు.

ఏదేమైనా ఐసీసీ టోర్నమెంట్లలో వరుస ఓటములు చవిచూసిన జట్టును ఉపేక్షించేది లేదని.. కచ్చితంగా చర్యలు ఉంటాయని ఆకిబ్ జావేద్ పేర్కొన్నాడు. సాకులు చెప్పి తప్పించుకునే వీలులేదు. కచ్చితంగా చర్యలు ఉంటాయి. ప్రతి మ్యాచ్‌కు ముందు ఫలితం అనుకూలంగా ఉంటుందనే భావిస్తాం.

కచ్చితంగా బాధ ఉంటుంది

కానీ ఒక్కోసారి చెత్త ప్రదర్శన కారణంగా తీవ్ర నిరాశకు గురికావాల్సి వస్తుంది. కచ్చితంగా ఈ ఓటములు మమ్మల్ని బాధించాయి. భవిష్యత్తులో మరింత మెరుగ్గా ఆడతామని జాతికి చెప్పడం తప్ప ప్రస్తుతం చేసేదేమీ లేదు" అని ఆకిబ్ జావేద్ చెప్పుకొచ్చాడు. కాగా లీగ్ దశలో భాగంగా చివరగా బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు ముందు హిందుస్తాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.

ఇక చాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్-'ఏ'లో ఉన్న పాకిస్తాన్ న్యూజిలాండ్, టీమిండియా చేతిలో ఓడి సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది. అంతకుముందు వన్డే వరల్డ్‌కప్-2023, టీ20 ప్రపంచకప్-2024లోనూ ఇదే తరహా చెత్త ప్రదర్శనతో నాకౌట్ దశకు కూడా చేరలేకపోయింది.

## ఇంగ్లాండ్ ఓటమి.. కన్నీరుపెట్టుకున్న మాజీ క్రికెటర్

స్పోర్ట్స్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీలో అఫ్ఘానిస్థాన్ సత్తా చాటింది. గ్రూప్-బి మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. దీంతో తమ దేశం ఓటమి పాలవడంతో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ నీల్ ఫెయిర్‌బ్రదర్ కన్నీరు పెట్టుకున్నారు.



లాహోర్ వేదికగా ఇంగ్లాండ్-అఫ్ఘానిస్థాన్‌ల మధ్య వర్చువల్ నాకౌట్ మ్యాచ్ జరిగింది. ఎనిమిది పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ఇంగ్లాండ్ ఓడిపోయిందంటూ స్నేహితుడు ఫెయిర్‌బ్రదర్‌కి, పాకిస్థాన్ క్రికెటర్ వసీం అక్రమ్ మెసేజ్ చేశాడు. అదివిని ఓటమితో కన్నీరు పెట్టుకున్నానని నీల్ ఫెయిర్‌బ్రదర్ తనతో చెప్పాడని అక్రమ్ తెలిపాడు. "ఇంగ్లాండ్ ఆట తీరుతో ఆ దేశ ప్రజలు ఎంతో కలత చెందారు. ఈ విషయం గురించి చెప్పినప్పుడు ఫెయిర్‌బ్రదర్ కంటతడి పెట్టుకున్నాడు. ఇది కేవలం ఆట మాత్రమేనని అతనికి ధైర్యం చెప్పాను" అని ఓ కార్యక్రమంలో అక్రమ్ వెల్లడించాడు.

ఇంగ్లాండ్ జట్టు ఎంపికపై పాక్ క్రికెటర్ విమర్శలు గుప్పించాడు. కాగా.. భారీ ఛేదనలో ఇంగ్లాండ్ తడబడ్డా.. రూట్ పోరాటంతో చివరివరకూ ఆ జట్టును రేసులో నిలిపాడు. కానీ ఆఖరికి ఆ జట్టుకు నిరాశ తప్పలేదు. రూట్ (120బీ 111 బంతుల్లో 11ఐ4, 1ఐ6) అద్భుతంగా పోరాడినా.. ఇంగ్లాండ్ విజయానికి కొద్ది దూరంలోనే నిలిచిపోయింది. 49.5 ఓవర్లలో 317 పరుగులకు ఆలౌటైంది.

## టీమిండియాకు భారీ షాక్...
## రోహిత్‌కు గాయం! గిల్‌కు జ్వరం?

స్పోర్ట్స్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌కు సన్నద్ధమవుతోంది. ఈ టోర్నీలో భాగంగా మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న భారత జట్టు.. కివీస్‌పై కూడా గెలిచి గ్రూపు స్టేజిని విజయంతో ముగించాలని పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ కోసం దుబాయ్‌లోని ఐసీసీ ఆకాడమీ గ్రౌండ్‌లో మెన్ ఇన్ బ్లూ తీవ్రంగా శ్రమిస్తోంది.



అయితే ఈ మ్యాచ్‌కు ముందు భారత్‌కు భారీ షాక్ తగిలే అవకాశం ఉంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొడ కండరాల గాయంతో భాదపడుతున్నట్లు తెలుస్తోంది. హిట్‌మ్యాన్‌తో పాటు స్టార్ ప్లేయర్ శుబ్‌మన్ గిల్‌కు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. దీంతో వీరిద్దరూ బుధవారం జరిగిన టీమ్ నెట్ ప్రాక్టీస్‌కు దూరమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

అస్వస్థత కారణంగా గిల్ హోటల్ రూమ్‌కే పరిమితం కాగా.. రోహిత్ శర్మ మైదానంకు వచ్చినప్పటికి ప్రాక్టీస్‌లో మాత్రం పాల్గోలేదని క్రిక్‌బజ్ తమ కథనంలో పేర్కొంది. గాయం తీవ్రతరం కాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ప్రాక్టీస్‌ను రోహిత్ స్కిప్ చేశాడని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

కాగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ తొడ కండరాల గాయంతో బాధపడ్డాడు. కొన్ని ఓవర్ల పాటు ఆటకు కూడా దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత తిరిగి మైదానంలో వచ్చాడు. అయినప్పటికి రోహిత్ అంత ఫిట్‌నెస్‌గా కన్పించలేదు. అయితే రోహిత్, గిల్ ప్రాక్టీస్‌కు దూరంగా ఉండడంపై బీసీసీఐ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

సూపర్ ఫామ్‌లో గిల్..

కాగా శుబ్‌మన్ గిల్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 101 పరుగులు చేసిన గిల్.. పాకిస్తాన్‌పై 46 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ కూడా తొలి రెండు మ్యాచ్‌ల్లో తన బ్యాట్‌ను ఝులిపించాడు.

ఒకవేళ వీరిద్దరూ న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమైతే భారత్‌కు గట్టి ఎదురు దెబ్బే అనే చెప్పాలి. మరోవైపు గాయం నుంచి కోలుకున్న స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తన ప్రాక్టీస్‌ను మొదలు పెట్టాడు. రోహిత్, గిల్ కివీస్‌తో మ్యాచ్‌కు దూరమైతే వారి స్థానాల్లో వాషింగ్టన్ సుందర్, రిషబ్ పంత తుది

## అలాంటోడు మళ్లీ వస్తున్నాడు..
## ఇక ప్రత్యర్థులకు చెమటలే.

స్పోర్ట్స్ న్యూస్ ,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్):ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎందరో టాలెంటెడ్ ప్లేయర్లను వరల్డ్ క్రికెట్‌కు అందించింది. సత్తా ఉన్న యువకులకు గోల్డెన్ చాన్స్‌లు ఇచ్చి ఎంకరేజ్ చేసింది. పెద్దగా పరిచయం లేని ఇతర దేశాల ఆటగాళ్లనూ కోటీశ్వరులను చేసింది. డబ్బుతో పాటు పేరు, గుర్తింపు, క్రేజ్ ఇచ్చి ప్రోత్సహించింది. స్టార్ ఆటగాళ్లను డెమీ గాడ్స్‌ను చేసింది. అలా ఐపీఎల్ వల్ల తన క్రేజ్‌ను మరింత పెంచుకున్న ఓ తోపు ప్లేయర్ మళ్లీ లీగ్‌లోకి వచ్చేస్తున్నాడు. 7 సీజన్ల పాటు క్యాష్ రిచ్ లీగ్‌లో బౌలర్లకు నరకం చూపించినోడు ఇప్పుడు పాత జట్టులోకి కొత్త పాత్రలో ఎంట్రీ ఇస్తున్నాడు. క్లాస్, మాస్ మిక్స్ చేసిన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన అలాంటోడు తిరిగి వస్తున్నాడంటే అంతా వణుకుతున్నారు.



కోచ్ రోల్‌లో తొలిసారి..

ఇంగ్లండ్ లెజెండ్ కెవిన్ పీటర్సన్ ఐపీఎల్ రాక ఖాయమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అతడితో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ టీమ్ మెంటార్‌గా అతడు ఎంపికయ్యాడు. ఐపీఎల్-2025లో మెంటార్ రోల్‌లో ఢిల్లీని నడిపించనున్నాడు పీటర్సన్. హెడ్ కోచ్ హేమంగ్ బదాని, అసిస్టెంట్ కోచ్ మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ వేణుగోపాల రావుతో కలసి ఢిల్లీ గెలుపు కోసం వ్యూహాలు రచించనున్నాడు. ఒకప్పుడు ఆటగాడిగా ఐపీఎల్‌లో దుమ్మురేపిన పీటర్సన్.. ఆ తర్వాత కామెంటేటర్‌గానూ ఆడియెన్స్‌ను అలరించాడు. కానీ కోచింగ్ రోల్‌లో కనిపించడం మాత్రం ఇదే ఫస్ట్ టైమ్. 2014లో తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ జట్టులోకే అతడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. కప్పు కోసం కొట్లాటలో డీసీ టీమ్‌ను అతడు ఏ విధంగా ముందంజలో ఉంచుతాడో చూడాలి.

# హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన శృతి హాసన్



మూవీ న్యూస్,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హీరోయిన్ శృతి హాసన్ హాలీవుడ్ సినిమాలో ఎంట్రీ ఇచ్చింది. సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ద్వారా ఇంటర్నేషనల్ సినిమాలో రంగ ప్రవేశం చేసింది. 5వ వెంచ్ ఫిలిం పెస్టివల్ లో ప్రదర్శించే రోజే ఇండియాలో కూడా ఈ మూవీ ప్రీమియర్ ఉంటుంది. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 2 వరకు ఫిలిం ఫెస్టివల్ ప్రదర్శన జరుగుతుంది.

డాఫ్నే షిమాన్ డైరెక్ట్ చేసిన 'ది ఐ' అనే మూవీలో లీడింగ్ లేడీ రోల్ లో శృతి నటించింది. ఈ బ్రిటిష్ మూవీ ద్వారా ఈ అమ్మడు ఇంటర్నేషనల్ డెబ్యూ ఇచ్చినట్లు కన్ఫామ్ అయ్యింది. మహా శివరాత్రి సందర్భంగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు.

శృతిహాసన్ ఈ మూవీలో దియాన పాత్రలో నటించింది. ఒక ఐలాండ్ లో తన కళ్లముందే చిక్కుకుపోయిన.. మునిగిపోయిన తన భర్త ఫెలిక్స్ కోసం ఒక యంగ్ గాళ్ చేసే ఒక జర్నీ.. ఆమెను వెంటాడుతున్న కథాశం గురించి.. ఆ తర్వాత జరిగిన సంఘటనల సమాహారమే ఈ థ్రిల్లర్.


తన భర్తను తిరిగి తీసుకువచ్చేందుకు ఒక పురాతన పద్ధతిలో చేసే ఒక ఆచారం చేయాల్సి ఉంటుంది. అయితే దాని కోసం ఒక ఘోరమైన త్యాగం చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత శృతిహాసన్ ను వెంటాడిన పరిస్థితులు ఏంటనేవి చాలా థ్రిల్లింగ్ గా.. భయానకంగా ఉంటాయని మూవీ టీమ్ చెబుతోంది.




# విడుదల తేదీ ప్రకటించిన ధనుష్ 'కుబేర'

మూవీ న్యూస్,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, వంటి క్లాసిక్ సినిమాలు తీసిన శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా.. టాలీవుడ్ అగ్ర నటుడు అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈ సినిమాలో నటిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను జూన్ 20న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ముంబై బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ధనుష్ ఇందులో బిచ్చగాడి పాత్రల్లో కనిపించనుండగా.. నాగార్జున బిజినెస్ టైకున్ పాత్రలో మెరవబోతున్నాడు. ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావుతో కలిసి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాడు. ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి.

# రజనీకాంత్ 'కూలీ'లో పూజా హెగ్డే.. ఫస్ట్ లుక్ రిలీజ్




మూవీ న్యూస్,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఆప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహిర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు పూజా హెగ్డే ప్రస్తుతం దళపతి విజయ్‌తో కలిసి జన నాయగన్ అనే చిత్రంలో నటిస్తుంది.

# మరోసారి విలన్ పాత్రలో?



మూవీ న్యూస్,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):బాలీవుడ్ అగ్ర నటుడు సంజయ్‌దత్ తెలుగులో వరుసగా సినిమాలు చేస్తున్నారు. 'డబుల్ ఇస్మార్ట్'లో ప్రతినాయకుడిగా నటించిన ఆయన ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్'లో కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. 'అఖండ-2' చిత్రంలో కూడా సంజయ్‌దత్ విలన్‌గా నటించే అవకాశముందని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్నది. ఆయన మరో తెలుగు చిత్రానికి ఓకే చెప్పారని సాయిధరమ్‌తేజ్ కథానాయకుడిగా 'సంబరాల ఏటిగట్టు' అనే చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కేపీ రోహిత్ దర్శకుడు. దాదాపు వందకోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని తెలిసింది. ఈ సినిమాలో ప్రతినాయకుడిగా సంజయ్‌దత్ నటించనున్నారని వార్తలొస్తున్నాయి. ఇటీవలే దర్శకుడు ఆయన్ని కలిసి కథ చెప్పారని, తన పాత్రలోని కొత్తదనం నచ్చడంతో సంజయ్‌దత్ ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించారని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది.

# పుట్టబోయే పిల్లల గురించి కూడా అలాంటి కామెంట్స్ చేస్తున్నారు: ప్రియమణి



మూవీ న్యూస్,27 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):యంగ్ హీరోయిన్‌లకు పోటీగా అగ్ర హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు నటి ప్రియమణి టాలీవుడ్, బాలీవుడ్‌లలో బిజీగా మారారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వివాహం చేసుకున్నప్పటినుంచి కొందరు ప్రజలు తనను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. తనకు పుట్టబోయే పిల్లల గురించి కూడా కామెంట్స్ చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. 2017లో ముస్తాఫారాజ్‌తో ప్రియమణి ఏడడుగులు వేసిన విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగిన నాటినుంచి ఆన్‌లైన్ వేదికగా విమర్శలు ఎదురవ్వడం ప్రారంభమయ్యాయని ప్రియమణి అన్నారు. "నాకు ఎంగేజ్‌మెంట్ జరగ్గానే నా మనుషులంతా ఆనందిస్తారని అనుకున్నాను. వారితో ఈ సంతోషకరమైన క్షణాలను పంచుకోవాలనుకున్నా. కానీ, అప్పటినుంచి నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. పిల్లలు పుట్టాక వారిని ఐసిస్‌లో జాయిన్ చేస్తారా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. అవి ఎంతగానో బాధ పెడుతున్నాయి. నేను మీడియా పర్సన్‌ను కాబట్టి అలాంటివాటిని పట్టించుకోను. కానీ, నా భర్తపై అలాంటి కామెంట్స్‌తో ఎందుకు దాడి చేస్తున్నారు. అతడి గురించి వివరాలు కూడా మీకు తెలియవు. కానీ, కామెంట్స్ మాత్రం చేసేస్తారు. ఇప్పటికీ కూడా నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే.. పదిలో తొమ్మిది కామెంట్స్ మా వివాహం మీదనే ఉంటాయి. వాటివల్ల బాధపడాల్సి వస్తోంది" అని ప్రియమణి అన్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com